క్లుప్తంగా

వేతనాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి


వినతిపత్రం చూపుతున్న రాత్లావత్ వశ్యా

డిండి : మండల పరిధిలోని పడ మటితండా గ్రామపంచాయతీలో మల్టీవర్కర్‌గా పని చేస్తున్న వారికి పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనం వెంటనే ఇప్పించాలని కోరుతూ రాత్లావత్ వశ్యా, సుజాత సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వేతనాలు ఇవ్వడంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ ఒకరిపై మరొకరు పొంతనలేని మాటలు చెబుతూ నిర్లక్ష్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నా రు. మల్టీవర్కర్స్ తమ ఆవేదన వ్యక్తం చే శా రు. ఈ విషయంపై ఎంపీడీఓ గిరిబాబును సంప్రదించినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

ప్రొటోకాల్ పాటించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

వేములపల్లి : ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రొటోకాల్ పాటించకుండా వ్యవహరించడం సరికాదని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే. క్రీడా చైర్మన్ హోదాలో తనను పిలువకుండానే పోటీలను ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గోవర్ధన, పుట్టల కురుపయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న మర్ల చంద్రా రెడ్డి

త్రిపురారం : మండలంలోని రూప్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కూన్యా తండాకు చెందిన కూన్యా నాయక్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి మృతుడు కూన్యా నాయక్ ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బహునూతుల నరేందర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి నాయక్, రాయనబోయిన వెంకటేశ్వర్లు, ధనావత్ జయరాం నాయక్, కలకొండ సైదయ్య, పకీరా నాయక్, దేవ్ సింగ్, పాతులోతు లక్ష్మా, వెంకట్రావు, కృష్ణ, లచ్చిరాం, కొటియా, చంద్రు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న ఎన్‌వీటీ

దేవరకొండ : విద్యార్థులు ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహించిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత శిక్షణ నేపథ్యంలో పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ఈనెల 17న నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని పాత ఊరులో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా సోమవారం దేశ గురువు రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో గణపతి పూజతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాభిశిల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగేంధర్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, పురోహితులు గణపతిశర్మ, శివయ్యాశర్మ, జయప్రకాశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

నందికొండకు 'సీసీ' కళ

- రూ.17కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు
- మరికొన్ని నిధులిస్తే వీధులన్ని పూర్తి
- నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం


పూర్తయిన సెయింట్ జోసెఫ్ స్కూల్ రోడ్డు


హిల్‌కాలనీలో మెయిన్ బజార్ రోడ్డు

నాగార్జునసాగర్ : ప్రత్యేక అభివృద్ధి(ఎస్‌డీఎఫ్) నిధులతో నందికొండ మున్సిపాలిటీలోని కాలనీల అంతర్గత రోడ్లు అద్దంలా మారాయి. 30ఏళ్ల తర్వాత రోడ్లకు మోక్షం కలిగి సీసీ రోడ్లుగా మారడంతో స్థానికులు సంతోషంగా ఉన్నారు. నేడు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ ఆ సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. హిల్‌కాలనీ, పైలాన్ కాలనీలకు కలిపి మరో రూ.5కోట్లు కేటాయిస్తే గతంలో వేసిన రోడ్లకు మరమ్మతులతో పాటు మరికొన్ని కొత్త రోడ్లు వేస్తే కాలనీల్లో అన్ని రోడ్లు పూర్తవుతాయని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హిల్‌కాలనీ, పైలాన్‌కాలనీలకు కలిపి రోడ్ల అభివృద్ధికి రూ.9కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవికాకుండా పైలాన్‌కాలనీకి పైలాన్ ఫిల్లర్‌నుంచి జెన్‌కో అతిథిగృహం వరకు ఉన్న రోడ్డును వెడల్పు చేస్తూ 60పీట్ల రోడ్డు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుకు రూ.8కోట్లు కేటాయించింది. తొమ్మిది కోట్లతో వేస్తున్న రోడ్లన్ని ఆదివారంతో పూర్తి కానున్నాయి. సాగర్ కాలనీలు నందికొండ మున్సిపాలిటీగా రూపుద్దికోవడంతో ఆ ప్రాంతం అభివృద్ధికి కేరాఫ్‌గా మారీ కాలనీల దశ తిరిగింది. రూ.28కోట్ల రూపాయలతో అభివృవద్ధి పనులు జరుగతున్నాయి. రూ.16కోట్లు రోడ్ల అభివృద్ధికి, హిల్ కాలనీలో డిజిటల్ లైబ్రరీకి రూ. కోటీ, పైలాన్‌కాలనీలో రూ.1.5కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.కోటీతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ, రూ.4.5కోట్లతో పాత బస్టాండ్‌లో ఆడిటోరియం నిర్మాణం, రూ.2కోట్లతో హిల్‌కాలనీలో సమీకృత మార్కెట్, రూ.కోటీతో వైకుంఠధామం పనులకు నిధులు మంజూరు చేయశారు. ఇవి కాకుండా ఇటీవల రూ.2కోట్లు మోడరన్ దోబీ ఘాట్స్ ఏర్పాటు నిధులు మంజూరయ్యాయి.

మరో రూ.28లక్షలు అదనంగా..

ఎమ్మెల్సీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు వద్ద బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రాహ్మనందరెడ్డి రూ.10లక్షల నిధులు తీసుకొచ్చి వాటితో హిల్‌కాలనీలో, పైలాన్ కాలనీలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టారు. ప్రపంచ పర్యాటక ప్రాంతం కావడంతో పర్యాటకుల అవసరార్థం ఈ టాయిలెట్స్ నిర్మిస్తున్నాు. లాగే పైలాన్ కాలనీలో 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిర రాజ్యసభ సభ్యులు కేశవరావు నిధుల నుండి రూ.5లక్షలు తెచ్చి అంతర్గత రోడ్డు నిర్మాణం చేశారు. రూ.పైలాన్‌కాలనీలోని ఆస్పత్రిని బస్తీ దవాఖాణాగా మార్చి రూ.13లక్షతో ఆధునీకరిస్తున్నారు.

స్థానిక నాయకులు నిధులు కేటాయించాలి..

స్థానికంగా నందికొండలో ఇళ్లు ఉండి ప్రజాప్రతినిధులుగా ఉన్న వాళ్లందరూ అంతర్గత రోడ్లకు నిధులు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేశవరావు, బడుగుల లింగయ్య యాదవ్, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, పెద్దవూర తిరుమలగిరి(సాగర్)ఎంపీపీలు ,పెద్దవూర జడ్పీటీసీ తదితర నాయకులు మరింత అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆడిటోరియం నిధులు సీసీ రోడ్లకు కేటాయించాలి



"హిల్‌కాలనీలో రంగనాథ రంగశాల పెద్ద ఆడిటోరియం ఉంది. పైలాన్‌లో మరొకటి నిర్మించాల్సిన అవసరం ఇప్పుడు లేదు. ఆ నిధులురూ.4.5కోట్లు సీసీరోడ్లకు మళ్లిస్తే దరిదాపుగా రోడ్లన్నీ పూర్తవుతాయి. రాబోయే రోజుల్లో పైలాన్‌లో ఆడిటోరియం నిర్మాణం చేసుకోవచ్చు.

– సుందర్‌రెడ్డి, విశ్రాంత ఎన్నెస్పీ ఉద్యోగి

ప్రభుత్వానికి సిఫారసు చేశాం



"పైలాన్‌కాలనీలో ఆడిటోరియం నిర్మాణానికి కేటాయించిన నిధులను స్థానికుల కోరిక మేరకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోములభగత్‌కుమార్ సిఫారసుతో ఆ నిధులను రోడ్లకు మళ్లించాలని కలెక్టర్ అనుమతితో ప్రభుత్వానికి ఫైలు పంపాం. ప్రభుత్వం అనుమతిస్తే దాదాపుగా రోడ్లన్నీ పూర్తవుతాయి.

– రవీందర్‌రెడ్డి,మున్సిపాలిటీ కమిషనర్

కులవృత్తుల పరిరక్షణకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


సంఘం సభ్యుడికి గుర్తింపు కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి : కులవృత్తుల పరిరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో మత్స్య సహకార సొసైటీ సభ్యులకు సోమవారం గుర్తింపు కార్డులు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. దళారీ వ్యవస్థ లేకుండా మత్స్యకారులే నేరుగా చేపలు పట్టుకొని అమ్ముకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కుల వృత్తులకు జీవం పోసేందుకు సీఎం కేసీఆర్ అనేక ప్రోత్సహకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సర్పంచ్ చిర్ర మల్లయ్యాయాదవ్, ఉప సర్పంచ్ అనిరెడ్డి పద్మశేఖర్‌రెడ్డి, వేములపల్లి, మాడుగులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఆసిఫ్, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా


ఏడీఈకి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : మండల పరిధిలోని కట్టగొమ్ముతండాకు చెందిన రైతులకు సంబంధించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవరకొండలోని ఏడీఈ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కళ్యాణ్‌నాయక్ మాట్లాడుతూ కట్టగొమ్ముతండాకు చెందిన 40మంది రైతులకు గాను ఒకటే ట్రాన్స్‌ఫార్మర్ ఉందనీ దీంతో సరిపోను విద్యుత్ అందకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. అంతేగాకుండా లో ఒల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు రైతులు సంబధిత అధికారులకు సమస్య విన్నవించినప్పటికీ స్పందించలేదని ఆయన ఆరోపించారు. అనంతరం ఏడీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు అంజయ్య, రమేష్, మల్లేష్‌నాయక్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


చందంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు


పెద్దవూర : ఆర్థిక సాయం అందజేస్తున్న రంజిత్ యాదవ్

చందంపేట : మండల కేంద్రానికి చెందిన లింగయ్య గతేడాది అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ సి ఫుడ్ అసోసియేషన్‌తో కలిసి మృతుడి భార్య పద్మకు సోమవారం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అన్వేశ్‌రెడ్డి, నరేశ్, సాయి చంద్ర, కుంభం రవితేజ, చిలువేరు అజేయ్, విష్ణుగౌడ్, వంశీరెడ్డి, పాల్గొన్నారు

పెద్దవూర : మండల కేంద్రంలోని వార్డు మెంబర్ వూర మధు కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ సోమవారం మధు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఆరూరి కొండలు తండ్రి అంజయ్య మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న రంజిత్ యాదవ్ కొండుల ఇంటికి వెళ్లి అంజయ్య మృ తదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) మండల ఎంపీపీలు అనురాధసుందర్‌రెడ్డి, భగవాన్ నాయక్, సర్పంచ్, ఎంపీటీసీ ఉన్నారు.

వైభవంగా గంగమ్మతల్లి జాతర


జాతరలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో యాదవులు ఎంతో పవిత్రంగా పూజించే గంగమ్మ తల్లి జాతర సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ గంగమ్మ జాతరకు పరిసరాల నుంచి భక్తులు, బంధువులు భారీగా తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు. జాతర సందర్భంగా గంగమ్మ తల్లికి స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అంతా పచ్చంగా ఉండాలని అమ్మవారికి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఏడుకొండలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పికెసి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి జగదీశ్, చంద్రశేఖర్, అశోక్, మల్లారెడ్డిలతో పాటు పలువురు యాదవులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పెద్దవూర : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం నాయకులు దుబ్బ రామచంద్రయ్య అన్నారు. మండలంలోని పులిచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నెలలు గడుస్తున్న నేటికీ ధాన్యం రాశులు కల్లాల్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుణబోయిన వెంకటయ్య, వీరబోయిన వెంకటయ్య, పాయ్య ఉన్నారు.


ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కృష్ణయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : పట్టణంలో చిట్టిప్రోలు కర్ణసాగర్ తండ్రి చిట్టిప్రోలు కృష్ణయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిప్రోలు కృష్ణయ్య చిత్రపటానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలగిరి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మనబోయిన చంద్రశేఖర్‌గౌడ్, మధుబాబు, వినయ్‌రెడ్డి, సైదులు యాదవ్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి


కలెక్టరేట్‌లో కోమటిగూడెం గ్రామస్తులు

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటిగూడెం గ్రామ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆ గ్రామస్తులు మాట్లాడుతూ తమ గామానికి కంపాసాగర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 275లో శ్మశాన వాటికకు ప్రభుత్వం భూమి ఉందని, అయితే దుగ్గెపల్లి గ్రామానికి చెందిన పరికశ్రీను అదే గ్రామానికి చెందిన కాశిమల్ల మల్లయ్య పేరున ఉన్న సర్వే నెంబర్ 275లో 2 ఎకరాల 8 గుంటల భూమి కొనుగోలు చేశాడు. దీంతో పాటుగా పరిక శ్రీను పక్కనే ఉన్న శ్మశాన వాటికి భూమిని కూడా కబ్జా చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామస్తులకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపాసాగర్ సర్పంచ్ అడివయ్య, కృష్ణయ్య, సాలయ్య, అంజయ్య, పద్మ, దుర్గయ్య, మౌనిక, మంగమ్మ, శివ, రవి, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్


మిర్యాలగూడ టౌన్ : క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


గుర్రంపోడులో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్


చింతపల్లిలో క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మిర్యాలగూడ టౌన్ : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులను వెలికితీసేందుకు ఈ సీఎం కప్ క్రీడలు ఎంతో దోహదపడుతాయని ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ముందుగా వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులను పరిచమం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతిరాంనాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నాయకులు వీర కోటిరెడ్డి, ఎండీ. యూసుఫ్, ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాలసత్యనారాయణ, పెద్దకోటిరెడ్డి, నాగుల్‌మీరా, నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు

క్రీడల్లో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు అనేది వస్తుందని మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడలను కమిటీ చైర్మన్, ఎంపీపీ కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల నోడల్ అధికారి సాంబశివరావు, తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, సైదులుయాదవ్, మండల ఏడుకొండలు, వెంకటరమణ చౌదరి, వీరారెడ్డి, పర్యవేక్షుడు కరుణాకర్‌రావు, డాక్టర్ లక్ష్మీప్రసన్న, మొయినుద్దీన్‌లతో పాటు పీఈటీలు పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం క్రీడాపోటీలను ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులకు సహకారం అందించేందుకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ గోవర్ధని, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, సర్పంచ్ చిర్ర మల్లయ్యాయాదవ్, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ అజ్మీరా దేవిక, వేములపల్లి, మాడుగులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, నాయకులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) భిక్షపతి తెలిపారు. మండల కేంద్రంలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హైస్కూల్‌లో క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్యారాజు, ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, హెచ్‌ఎంలు లక్ష్మణ్‌నాయక్, నర్సింహ నాయక్, ఆర్ఐ అక్తర్ అలీ, పీఈటీలు శ్రీనివాస్, శ్రీలేఖ, అరుణ, ఎల్ నగేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చింతపల్లి : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వెంకట్‌రెడ్డి, కుంభం శ్రీశైలం, ప్రసాద్, ఎండి.ఖాలెద్, శాంతయ్య పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసేందుకే పోటీలు

గుర్రంపోడు : సీఎం కప్ క్రీడలతో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో క్రీడలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, నాయకులు చంద్రశేఖర్‌రావు, సింగం ప్రవీణ్, చక్రవర్తి, ముత్యాలు, చంద్రమౌళి, నాగరాజు, చక్రవర్తి, నర్సింహ్మ, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

హాలియా : క్రీడల్లో గెలుపోటములు సహజమని యువతీ, యువకులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ అనుముల మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, అనుముల, తిరుమలగిరి మండలాల ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, ఆంగోతు భగవాన్‌నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, హైస్కూల్ హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, కాశయ్య, వినయ్‌రెడ్డి, సైదులు యాదవ్, ఆంజాద్‌ఖాన్, మక్బుల్, జలీల్‌ఖాన్, మధుబాబు, రావులపాటి యల్లయ్య, సీకే రమేష్ ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : క్రీడాకారుల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, జెడ్పీటీసీ ఆంగోతు సూర్యభాషా నాయక్, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుంకిశాలతండా సర్పంచ్ జ్యోతి రామకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, ఎంపీఓ లలిత, ఎస్ హరిబాబు, బంగారుకుంట తండా సర్పంచ్ సుజా త, డాక్టర్ ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ రఘు, సీనియర్ అసిస్టెంట్ మీర్ అలీ తదితరులున్నారు.

నిడమనూరు : సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడలు సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరీలు ప్రారంభించారు. అథ్లెటిక్స్, ఖోఖో, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీళ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ప్రతాప్‌కుమార్, ఎంఈఓ బాలునాయక్, ఎస్ఐ శోభన్‌బాబు, పీఈటీలు షహీద్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామీణ యువత ఉత్సాహంగా క్రీడల్లోనూ రాణించాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భరత్, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, అర్వపల్లి నర్సింహ, యాదగిరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలరాజు రెడ్డి, ఎస్ఐ రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవూర : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఛీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర, తిరుమలగిరి, అనుముల ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, పేర్ల సుమతిపురుషోత్తం, స్థానిక సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ కృష్టారావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్యా నాయక్, సర్పంచ్‌లు కొండయ్య, శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ పోటీలను ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, హెచ్‌ఎం మంద సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, నర్సింహారావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ మాధవరం సునీత ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, మండల ప్రత్యేకాధికారి వీరప్ప, ఎస్ఐ.సైదులు, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు బూషిపాక వెంకటయ్య, ఏటి రాధిక కృష్ణ, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.